WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 21 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 112
పేజీలు: 08 | వెల: రూ.2:00




## తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తాం

త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తెలిపారు. డ్రైవర్లు సహా వివిధ కేటగిరీల్లో పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. వీటిలో 2 వేల

మిగతా 2 లో..




## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు పడే అవకాశం

వాతావరణశాఖ మరోసారి హెచ్చరికలు జారీ

తెలుగు రాష్ట్రాల్లో భిన్నవాతావరణం కనిపిస్తోంది. ఓ వైపు భీభత్సమైన ఎండలు జనాలను ఉక్కిరిబిక్కి చేస్తుంటే%ా% అంతలోనే వర్షాలు అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. అప్పుడప్పుడు ఈదురుగాలుతో కూడిన వడగళ్ల వానలు బెంబేలెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. ద్రోణి ప్రభావంతో సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందంటోంది. ఏపీతో పాటు

మిగతా 2 లో..



# హైదరాబాద్‌కు ఎకో టౌన్

- జపాన్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం
- కిటాక్యూషు సిటీ మేయర్ సీఎం భేటీ
- క్లీన్ హైదరాబాద్ కోసం ఒప్పందాలు
- జపాన్‌లో కొనసాగుతున్న పర్యటన
- జపనీస్ భాషా పాఠశాల కోసం చర్చలు
- ప్రతిపాదనను ప్రస్తావించిన సీఎం రేవంత్



జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని ఆదివారం సందర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, పీ9 ఎల్ఎల్పీ , న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై తెలంగాణ ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ జపాన్ నగరం కిటాక్యూషు ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి రాష్ట్ర ప్రతినిధులకు వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంతో పంచుకునేందుకు కోరగా వారు అంగీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ డెవలప్ చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమై వాతావరణాన్ని అందించగలమని ధీమా వ్యక్తం చేశారు. ఐటీ, పరిశ్రమల

మిగతా 2 లో..

# తొలి హైడ్రోజన్ రైలుకు అంతా సిద్ధం

జులై నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం

జీంద్ నుంచి సోనిపత్ మధ్య ప్రారంభం




దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలు జూలై నుంచి హరియాణాలోని జీంద్ జిల్లాలో పరుగులు తీయనుంది. జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది. అయితే హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణం రెండు నెలల్లో పూర్తవుతుంది. ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ అశోక్ వర్మ ఆదివారం హైడ్రోజన్ ప్లాంట్‌ను పరిశీలించారు. హైడ్రోజన్‌తో నడిచే రైలు నిర్మాణ పనులు చెన్నైలో జరుగుతున్నాయని అశోక్ వర్మ తెలిపారు. ఆ పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. ఇక్కడ హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రత కోసం పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. చెన్నైలో తయారు చేస్తున్న రైలును జీంద్‌కు తీసుకువచ్చాక ట్రయల్ రన్ జరుగుతుందని తెలిపారు. జీంద్, సోనిపత్ మధ్య సజావుగా ప్రయాణం ప్రారంభమవుతుందని అన్నారు. జనరల్ మేనేజర్ అశోక్ వర్మ తనిఖీ సమయంలో రైల్వే ఉద్యోగుల సమస్యలను విన్నారు. జీంద్‌లోని వాషింగ్ లైన్‌ను ప్రస్తుతం 17 కోచ్‌ల సామర్థ్యంతో ఉండగా, దాన్ని 23 కోచ్‌లకు విస్తరించాలని సూచించారు. దీనిపై ఆయన అధికారులతో చర్చించారు. ఆరు కోచ్‌ల విస్తరణకు పనులు ప్రారంభించాలని చెప్పారు. కొత్త రైల్వే జంక్షన్ పునరుద్ధరణ పనులు ఆగస్టు-సె[illegible]టంబ[illegible] నాటికి పూర్తవుతాయని పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. యూనియన్ల నాయకులు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని జనరల్ మేనేజర్‌కు సమర్పించారు. జీంద్‌లోని రైల్వే ప్యానెల్‌లో ఆస్పత్రి లేకపోవడం అనే అంశాన్ని నాయకులు లేవనెత్తారు. జీంద్‌లో దాదాపు నాలుగు వేల మంది రైల్వే ఉద్యోగులు, వెయ్యి మంది మాజీ ఉద్యోగులు ఉన్నారని వారు విన్నవించారు. అయితే రైల్వే ప్యానెల్‌లో ఆస్పత్రి లేదు. గతంలో రెండు ఉండగా, ఇప్పుడు ఒక్క ఆస్పత్రి కూడా లేదు. అయితే జీంద్‌లోని రెండు ఆస్పత్రులను ప్యానెల్‌లో చేర్చే ఫైల్ ప్రక్రియలో ఉందని రైల్వే ఉద్యోగులు తెలిపారు. త్వరలోనే దానిని ఆమోదించమని జనరల్ మేనేజర్‌ను కోరారు. అయితే జనరల్ మేనేజర్ ఆస్పత్రిలో విషయంలో వ్యక్తిగత ఆసక్తి చూపుతానని వెల్లడించారు. రైల్వే ఉద్యోగులు ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా ఆ పనిని త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

## కర్ణాటక మాజీ డీజీపీ దారుణహత్య

భార్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కర్ణాటక రాష్ట్ర మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ దారుణహత్యకు గురయ్యారు. బెంగళూరులోని హైసోర్ లేఅవుట్‌లోని తన నివాసంలో ఓం ప్రకాష్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారని పోలీసు అధికారులు తెలిపారు. 1981 బ్యాచ్ అధికారి అయిన 68 ఏళ్ల ఈ రిటైర్డ్ ఇండియన్ పోలీస్ సర్వీస్అధికారి. ఆయన నివాసంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో మాజీ డీజీపీ ఓం ప్రకాష్ పడి ఉన్నట్లు గుర్తించి పోలీసుకు సమాచారం అందించారు. ఆయన శరీరంపై పదునైన ఆయుధంతో దాడి చేసి

మిగతా 3 లో..




## మారనున్న దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు

- అందులో కంపెనీ సెక్రటరీల కీలక పాత్ర
- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- ఐసీఎస్ఐ నూతన భవనానికి భూమిపూజ



హైదరాబాద్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఐసీఎస్ఐహైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి భూమిపూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. . ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా నూతన భవన నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఖైరతాబాద్‌లోహైదరాబాద్ చాప్టర్ బిల్డింగ్‌కు


మిగతా 2 లో..

## నేటి నుంచి భారత్‌లో జేడీ వాన్స్ పర్యటన

మోదీ ఆతిథ్యం స్వీకరించనున్నఅమెరికా ఉపాధ్యక్షుడు

ఢిల్లీ, జైపుర్, ఆగ్రాను సందర్శించే అవకాశం

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబం భారత్‌లో పర్యటించనున్న విషయం తెలిసిందే. సతీమణి ఉషా వాన్స్, తమ పిల్లలతో కలిసి ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకూ పర్యటిస్తారు. ఢిల్లీ, జైపుర్, ఆగ్రాను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా, పిల్లలు ఇవాన్, వివేక్, మీరాబెల్ సోమవారం



మిగతా 3 లో..

## తొలిసారిగా అధికారికంగా ఇంద్రవెల్లి సభ

- స్మారక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నద్ధం
- అమరవీరుల స్ఫూర్తితో ఆది వాసుల అభివృద్ధి
- అమరుల కుటుంబాలకు అం డగా ఉంటాం
- ఇంద్రవెల్లి సంస్మరణ సభలో ఇంచార్జి మంత్రి సీతక్క



భూమి కోసం భుక్తి కోసం విము క్తి కోసం పోరాడి అమరులైన వారి కుటుంబాలను అన్ని వి ధాలుగా ఆదుకుంటామని వారి కి అండగా ఉంటామని, అమర వీరుల స్ఫూర్తితో గ్రామీణ ప్రాం తాల అభివృద్ధి తో పాటు పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరాలు, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో ని ఇంద్రవెల్లి లో అధికారికంగా నిర్వహించిన ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మ రణ సభలో అమర వీరుల స్థూపం వద్ద మంత్రి సీతక్క ఘ ఘనంగా నివాళులర్పించారు. జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్య క్రమంలో పంచాయితి రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా మంత్రి

మిగతా 2 లో..

## సంపాదకీయం

### రాజ్యాంగ విరుద్ధ వైఖరి

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇపే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు–పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## హైదరాబాద్‌కు ఎకో టౌన్

మొదటిపేజీ తరువాయి..

శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రం అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలనతో జపాన్ కంపెనీల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్వెస్టర్లు, సంస్థలకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. హైదరాబాద్%-% కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉంది. మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధుల బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కేంద్రంగా ఉన్న ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును తెలంగాణ నేతలు, అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.



## మారనున్న దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు



మొదటిపేజీ తరువాయి..

నిర్మాణానికి భూమిపూజ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.
కార్పొరేట్ గవర్నెన్స్‌కు %×జూ×% హైదరాబాద్ చాప్టర్ కీలక ఘట్టమని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ కూడా ఒకటి కావడం సంతోషకరమని చెప్పారు.ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు విలువలను పాటిస్తూ పారదర్శకంగా చట్టాలను అనుసరించేలా చేస్తూ దేశ కార్పొరేట్ గవర్నెన్స్‌కు కంపెనీ సెక్రటరీలు వెన్నెముకలా నిలిచారన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్కృతిని పెంపొందించడంతోపాటు దేశీయ వ్యాపారంపై నమ్మకం కలిగేలా చేశారని ప్రశంసించారు. ఈ నమ్మకంతోనే దేశవిదేశాల పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే.. 2047 నాటికి భారత్.. వికసిత భారత్‌గా ఎదిగేందుకు.. ప్రపంచ దేశాల్లో వ్యాపార రంగం అభివృద్ధి చెందేందుకు లు కృషి చేయాలని పిలుపునిచ్చారు కిషన్‌రెడ్డి.ఇక.. ఇప్పటికే భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుందని, కంపెనీ సెక్రటరీల ప్రొఫెషనల్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే ఇది సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

## తొలిసారిగా అధికారికంగా ఇంద్రవెల్లి సభ

మొదటిపేజీ తరువాయి..

సీతక్క, ఆదిలాబాద్ ఎంపీ గొడం నగే ష్, ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్, ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూగు ప్తా, మాజీ కేంద్రమంత్రి వేణు గోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా సార్ మేడీ లు, తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 20 న అమరవీరుల సంస్కరణ సభ లు నిర్వహించడం జరుగు తుందని ప్రకటించారు. ప్రభుత్వం అధికారికంగా అమ రవీరుల సంస్మరణ సభ నిర్వ హించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకపోవడం వల్ల ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు.మొదటి సారిగా ఈ ఏడాది ఏప్రిల్ 20 న అధికారికంగా ఈ కార్యక్ర మం నిర్వహించారు. దీంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. కాగా .. నాలుగు దశాబ్దాల కిందట ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమం, నిలదీసి అడిగితే తప్పా బతుకు మారదనే ఆక్రోషం, జనంలో జనమై నినదించేలా చేసిన తెగువ పోలీసు





కాలుల్పకు దారితీసింది. స్వతంత్ర భారతావనిలో మరో జలియన్‌వాలాబాగ్ దురంతంలా ప్రసిద్ధి పొందిన అమరత్వం. నేడు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్న నవోదయం.దుర్భరమైన జీవన విధానమే వారిని నినదించేలా చేసింది. రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమించినా మెతుకు దొరకని ధైన్యమే పిడికెలెత్తేలా పురికొల్పింది. నిషేదాజ్ఞలను లెక్కచేయకుండా ముందుకువెళ్లేలా ధైర్యాన్నిచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో 1981 ఏప్రిల్ 20నాడు పోలీసుల కాల్పులకు దారితీసిన ఘటన మరో జలియన్ వాలాబాగ్‌గా ప్రాచుర్యం పొందటానికి దారితీసిన విషాదభరితమైన సంఘటన. అర్ధాకలితో బతుకు వెళ్లదీసిన ఉమ్మడి ఆదిలాబాద్ ఆదివాసీల బతుకు దెరువు అత్యవసర పరిస్థితి తర్వాత మరింత దిగజారింది. బతకడమే కష్టంగా మారింది. ఆకలి, అనారోగ్యంతో వెళ్లదీస్తున్న వారికి ఆసిఫాబాద్‌కు పొరక దొర పేరిట వచ్చిన వరంగల్ జిల్లా ఆజాంజాహిమిల్లు కార్మికుడు దాసరి లక్ష్మీకాంతం పలకరింపు బతుకుపై భరోసా కల్పించింది. పటేల్, పట్వారీ వ్యవస్థతో అణచపడిన ఆదివాసీలను స్వయం పాలన కోసం ఉద్యమించేలా చైతన్యపర్చింది.భూమి, భుక్తి, విముక్తి పేరిట అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ రైతు కూలి సంఘం 1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో భారీ సభ ఏర్పాటు చేసింది. తొలుత అనుమతించిన పోలీసులు తర్వాత నిషేదాజ్ఞలు అమలు చేశారు. విషయం తెలియని ఆదివాసీలు ముందుకెళ్లారు. ఓ ఆదివాసీ మహిళపై పోలీసు చేసిన అఘాయిత్యం అలజడికి కారణమై కాల్పులకు దారితీసింది. వందలాది మంది చనిపోయినా పోలీస్ యంత్రాగం కేవలం 13 మంది మరణించినట్లు ప్రకటించింది. అలా భూమి, భుక్తి, విముక్తి నినాదంతో ఆదివాసీలు చేపట్టిన ఉద్యమం రక్తసిక్తమైంది.పీపుల్స్‌వార్ ప్రమేయంతోనే ఇంద్రవెల్లి సభ జరిగిందనే ఏకైక కారణంతో ఏప్రిల్ 20 వస్తుందంటే 43 ఏళ్లుగా అక్కడ నిషేదాజ్ఞలు విధిస్తున్నారు. ఆదివాసీలు సంప్రదాయరీతిలో నివాళులర్పించుకోకుండా పోలీస్ పహారా కొనసాగుతోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంద్రవెల్లి అమరుల స్థలాన్ని స్మారక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ.కోటి మంజూరు చేసింది.ఈ ఏడాది ప్రభుత్వమే అధికారికంగా సభ నిర్వహించటం గాయపడిన ఆదివాసీల భుజం తట్టినట్లైంది. నిషేదాజ్ఞలు ఎత్తివేయటం ఆహ్వానించే పరిణామమే కానీ, రక్తం చిందించిన ఆనాటి అమరుల కలను సాకారం చేయాల్సిన బాధ్యత పాలకులపైనే ఉందనేది ఆదివాసీల మనోగతంగా వినిపిస్తోంది. సర్కారు నిర్ణయం అభద్రతతో ఉన్న ఆదివాసీలకు ధైర్యానిస్తోంది. రాజకీయాలకు తావు లేకుండా అమరుల కల సాకారం చేయాలనే ఆర్థతతో నిండిన గుండెల్లో అభ్యర్థన వినిపిస్తోంది.

## తెలంగాణ ఎప్‌సెట్ హాల్‌టికెట్లు విడుదల

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'టీజీఎప్‌సెట్–2025కు సంబంధించి అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల హాల్‌టికెట్లను జేఎన్‌టీయూ హైదరాబాద్ ఏప్రిల్ 19న విడుదల చేయనున్నట్లు పేర్కొంది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబరు, క్వాలిఫైయింగ్ పరీక్ష హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్ష హాల్‌టికెట్లను ఏప్రిల్ 22న ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదీల్లో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 12 గంటల వరకు రెండు సెషన్లలోబీ ఏప్రిల్ 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు.అదేవిధంగా ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షను మే 2 నుంచి 4 వరకు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో ప్రతిరోజూ రెండు సెషన్లలో అంటే, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 12 గంటలకు వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 86,101 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇక రెండు విభాగాలకు కలిపి 253 మంది దరఖాస్తు చేసున్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో 124 ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది. ఎప్‌సెట్ పరీక్షల నిర్వహణకోసం తెలంగాణతోపాటు ఏపీలోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో 16 పట్టణాలు/నగరాల్లో, ఏపీలో రెండు నగరాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తెలంగాణలో నల్లగొండ, కోదాడ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటలో కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఇక ఏపీలో కర్నూలు, విజయవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.
పరీక్ష విధానం: మొత్తం 160 మార్కులకు ఆన్‌లైన్ విధానంలో రాతపరీక్ష నిర్వహిస్తారు. ఇంటర్ మొదటి సంవత్సరం, చివరి సంవత్సరం నుంచి 100 శాతం సిలబస్‌తో పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో ఎప్‌సెట్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో మ్యాథమెటిక్స్/ బయాలజీ నుంచి 80 ప్రశ్నలు- 80 మార్కులు, ఫిజిక్స్ నుంచి 40 ప్రశ్నలు–40 మార్కులు, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు–40 మార్కులు. ప్రతిప్రశ్నకు ఒకమార్కు ఉంటుంది. పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉండవు. ఇంటర్ మొదటి సంవత్సరం, చివరి సంవత్సరం నుంచి 100 శాతం సిలబస్‌తో పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో ఎప్‌సెట్ పరీక్ష నిర్వహించనున్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.డ్రైవర్ పోస్టులు%-% 2000 శ్రామిక్ %-%743 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) %-% 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) %-% 114 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ %-% 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ %-% 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) %-% 23 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్)




%-% 11 అకౌంట్ ఆఫీసర్స్ %-% 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ %-% 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ %-% 7 ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది. ఇప్పటికే ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించినప్పుడు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ నోటిఫికేషన్ ఆలస్యమైందని.. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పూర్తి కావడంతో ప్రజా పాలన ప్రభుత్వం భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమయ్యిందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఇప్పటికే మహా లక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని, ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయ్యిందని పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు పడే అవకాశం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని పలు జిల్లాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని ఉందంటోంది వాతావరణ శాఖ. అలాగే పగటి ఉష్ణోగ్రతలు సైతం ఏమాత్రం తగ్గవంటోంది. 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతాయని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది.ఇటు ఆంధ్రప్రదేశ్ లోనూ సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ






జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందంటోంది వాతావరణశాఖ. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం మరికొన్ని రోజులపాటు ఉండే అవకాశం ఉందంటున్నారు వాతావరణశాఖ అధికారులు. ఎండలు ఎండలే౫% వానలు వానలే అని చెబుతున్నారు. రాత్రివేళ బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటోంది.

## కృతిక్షకు నాట్య కిరీటి అవార్డు

హనుమకొండ , ఏప్రిల్ 20 (సాక్ష్యం)

హనుమకొండ కె.ఎల్.ఎన్.రెడ్డి కాలనీ లో ఆర్యభట్ట హైస్కూల్లో చదువుతున్న చిన్నారి పోగు కృతిక్ష కు నాట్య కిరీటి అవార్డు లభించింది. నవ్వుల చక్రవర్తి చార్లీ



చాప్లిన్ 136వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రోజా క్రియేషన్స్ వారు ఏర్పాటు చేసిన నృత్య కళా ప్రదర్శనలో పోగు కృతిక్ష పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచినందుకుగాను ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ , స్నేహ చెస్ట్ క్లినిక్ ఫౌండర్ డాక్టర్ స్నేహ మరియు రోజా క్రియేషన్స్ కళా సంస్థ ఫౌండర్స్ చేతుల మీదుగా నాట్య కిరీటి అవార్డును అందుకుంది. కుమారి పోగు కృతిక్ష హరిత కళాక్షేత్రం లో తన గురువు డాక్టర్ హరిత గారి వద్ద నృత్యం లో శిక్షణను పొందుతుంది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నృత్య ప్రదర్శనలో చిన్నారి మరింతగా రాటుదేలి మరెన్నో అవార్డులను సాధించాలని ఆకాంక్షించారు.

## 22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక!

### గ్రేటర్ వార్ వైపేనే అందరి చూపు

**22 ఏళ్ల తర్వాత ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతుండటంతో అందరి చూపు ఇప్పుడే గ్రేటర్ వార్ వైపేనే నెలకొంది. బలాబలాల్లో మజ్లిస్‌కు మొగ్గు ఉన్నా.. వార్ వన్ సైడ్ కాదంటోంది భారతీయ జనతా పార్టీ. ఇంతకీ ఎంఐఎం వర్సెస్ బీజేపీ పోరులో ఫలితం ఎలా ఉ ండబోతోంది? గాలిపటాన్ని అడ్డుకునేందుకు కమలం ముందున్న దారేది? అన్నదీ తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లీస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదారు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.**

హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు. మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్ట్ మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉ ల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పోరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49



ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15o9 కలిపి 24. కాంగ్రెస్ 7o7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్ధతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది. నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పోరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

## నేటి నుంచి భారత్ లో జేడీ వాన్స్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 10 గంటలకు దిల్లీలోని పాలం ఎయిర్‌బేస్‌లో లాండ్ కానున్నారు. వారి వెంట విదేశాంగ శాఖకు చెందిన ఐదుగురు సీనియర్ అధికారులు ఉంటారని తెలుస్తోంది. వీరికి సీనియర్ కేంద్ర మంత్రి, అధికారులు స్వాగతం పలుకనున్నారు. ఢిల్లీ చేరుకున్న కొన్ని గంటల తర్వాత వాన్స్ కుటుంబం స్వామినారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. సాంప్రదాయ చేతి వృత్తుల వస్తువులు అమ్మే షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా సందర్శించే అవకాశం ఉంది.

వారిది పూర్తిగా ప్రైవేట్ పర్యటనే అయినప్పటికీ.. సోమవారం సాయంత్రం 6:30 గంటలకు ప్రధాని మోదీ వారికి ఆతిథ్యమివ్వనున్నారు. అనంతరం వాన్స్‌తో మోదీ పలు చర్చలు సాగించనున్నారు. భారత్ %–%అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయడంతో పాటు రెండు దేశాల మధ్య సంబంధాలను పెంచే మార్గాలపై చర్చించనున్నారు.

మోదీ నాయకత్వం వహించే భారత బృందంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోబాల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పాల్గొంటారని సమాచారం. చర్చల అనంతరం ప్రధానమంత్రి వాన్స్‌తో పాటు ఆయన వెంట ఉన్న అమెరికన్ అధికారులకు మోదీ విందు ఇవ్వనున్నారు.వాన్స్ కుటుంబం ఢిల్లీలోని ఐటీసీ మౌర్య షెరటన్ హోటల్‌లో బస చేయనున్నారు. సోమవారం రాత్రి జైపూర్‌కు బయల్దేరనున్నారు. ఏప్రిల్ 22న వాన్స్ బృందం పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. వాటిలో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించిన అంబర్‌కోట కూడా ఉంది. ఆ తర్వాత మధ్యాహ్నం రాంబాగ్ ప్యాలెస్‌లో వారు బసచేయనున్నారు. 24న జైపూర్ నుంచి అమెరికాకు బయల్దేరుతారు.వాన్స్ ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన



జైపూర్‌లోని రాజస్థాన్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగే సభలో వాన్స్ ప్రసంగించనున్నట్లు అధికారులు తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో భారతదేశం%–%అమెరికా సంబంధాలపై వాన్స్ ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది.అమెరికా ఉపాధ్యక్షుడు, ఆయన కుటుంబం ఏప్రిల్ 23 ఉదయం ఆగ్రాకు వెళ్లే అవకాశం ఉంది. ఆగ్రాలో వారు తాజ్ మహల్ తోపాటు వివిధ భారతీయ కళాఖండాలను ప్రదర్శించే బహిరంగ ఎంపోరియం అయిన శిల్పగ్రామ్‌ను సందర్శిస్తారు. ఆగ్రా పర్యటనను ముగించిన తర్వాత వాన్స్ కుటుంబం ఏప్రిల్ 23 జైపూర్‌కు తిరిగి వస్తారు. లగ్జరీ హోటల్ తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉ ష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

## కర్ణాటక మాజీ డీజీపీ దారుణహత్య

మొదటిపేజీ తరువాయి..

గాయపరిచినట్లు పోలీసులు గుర్తించారు. మాజీ డీజీపీ ఓం ప్రకాష్ హత్య కేసులో ఆయన భార్య పల్లవి పాత్ర ఉందని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆయన భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పీటీఐ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. మాజీ డీజీపీ మృతిచెందారన్న సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ ఉ న్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శవపరీక్ష కోసం డెడ్



బాడీని పంపారు. ఫోరెన్సిక్ బృందం దర్యాప్తులో కీలకంగా మారనుంది. మాజీ డీజీపీ ఓం ప్రకాష్ ది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా ఆయన భార్య పల్లవిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు మాత్రం ఇది భార్య పని లేక సన్నిహిత కుటుంబసభ్యుల పాత్ర ఉ ందని అనుమానిస్తున్నారు. కుటుంబ వివాదం హత్యకు దారి తీసిందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రకారం.. మాజీ డీజీపీ ఓం ప్రకాశ్‌ను మూడు సార్లు కత్తి లేక పదునైన ఆయుధంతో పొడిచి చంపినట్లు తెలుస్తోంది. హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని నివాసం నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కుటుంబ వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు. భార్యనే ఓం ప్రకాష్ ను హత్య చేసిందని, లేక వేరొకరి సాయంతో హత్య చేయించిందా అని అనుమానిస్తున్నారు.తన ప్రాణాలకు ముప్పు ఉందని కొందరు సన్నిహితులకు ఓం ప్రకాష్ ఇటీవల చెప్పారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పోలీసులు ఆయన భార్య, కుమార్తెలను విచారించారు. బెంగళూరు పోలీస్ కమిషనర్ బి దయానాంద్ మీడియాతో మాట్లాడుతూ.. మధ్యాహ్నం 4 నుండి 4:30 గంటల మధ్య మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ మరణించారని సమాచారం అందింది. ఆయన కుమారుడిని సంప్రదించాం. ఆయన ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం. పదునైన ఆయుధంతో పొడిచి హత్య చేశారు. దాని వల్ల తీవ్ర రక్తస్రావం జరిగి ఆయన చనిపోయి ఉంటారని" అన్నారు.ఓం ప్రకాశ్ 2015 మార్చి 1న కర్ణాటక 38వ డీజీపీగా నియమితులయ్యారు. ఆయన గతంలో హోం గార్డ్స్ కమాండెంట్ జనరల్, అగ్నిమాపక, అత్యవసర సేవలు, పౌర హక్కులు, కర్ణాటక లోకాయుక్త, సిఐడీ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. రవాణా కమిషనర్‌గా కూడా సేవలు అందించారు. కార్వార్ జిల్లాలోని భట్కల్ ప్రాంతంలో కమ్యూనికేషన్ ఉద్రిక్తతలను సమర్థవంతంగా నిర్వహించారు. బెంగళూరులో జరిగిన రెండు ప్రధాన ఉగ్రవాద ఘటనల దర్యాప్తులో కీలక పాత్ర పోషించారు. 2013 ఏప్రిల్ 17న బీజేపీ ఆఫీసు సమీపంలో జరిగిన బాంబు పేలుడు, 2014 డిసెంబర్ 28న చర్చ్ స్ట్రీట్ పేలుడు ఘటన కేసులు దర్యాప్తు చేశారు.

## పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**–ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి**

**–జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి**

**–నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్**

హైదరాబాద్, ఏప్రిల్ 20(సాక్ష్యం): రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా






జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మామిడి పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకు బాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్, రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

## స్లాట్‌తోనే రిజిస్ట్రేషన్.. రాష్ట్రమంతా అమలుకు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రణాళిక

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కొత్త స్లాట్ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని అధికారులు అంచనాకు వచ్చారు. గతంలో దస్తావేజులు తీసుకుని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, కావాల్సిన ఆధారాలన్నీ పరిశీలించుకుంటే రిజిస్ట్రేషన్ ఎప్పుడనేది తెలిసేది కాదు. ఫలానా రోజున రావాలని అధికారులు చెబితే చెట్ల కిందనో, కార్యాలయం ముందో గంటలకొద్దీ వేచి చూడాల్సి వచ్చేది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానం ఇందుకు భిన్నం. ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోవాలి. అది ఇచ్చిన ప్రకారం కంప్యూటర్ కేటాయించిన సమయానికి వెళితే లావాదేవీ పూర్తవుతోంది. అందుకే వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 122 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని ఆ శాఖ భావిస్తోంది.ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు అమలవుతున్న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించిన లావాదేవీలను, ఎదురవుతున్న అవాంతరాలను, టెక్నికల్ అంశాలను ఉ న్నతాధికారులు పరిశీలిస్తున్నారు.రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల రిజిస్ట్రార్ల పరిధిలో షిఫ్ట్ విధానం అమలు చేసే ప్రణాళికలు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల పరిధిలో రోజుకు సగటున 100 డాక్యుమెంట్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక సబ్ రిజిస్ట్రార్‌కు 48 స్లాట్లు కేటాయిస్తుండగా ఎక్కువ సంఖ్యలో డాక్యుమెంట్లు వచ్చే కార్యాలయాలకు అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులు భావిస్తున్నారు.ఉదయం 8



నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్నాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది వరకు మరో షిఫ్ట్‌ను అమలు చేయడం ద్వారా పనిభారం తగ్గించడంతో పాటు ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం చంపాపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకీకృత విధానం విజయవంతంగా నడుస్తోంది. వీటిల్లో ఎక్కడ రద్దీ తక్కువగా ఉంటే అక్కడికి స్లాట్ వేరే చోటకి బదలాయింపు ఆటోమేటిక్‌గా జరుగుతోంది. ఇదే విధానాన్ని ఫరూఖ్‌నగర్–షాద్‌నగర్, సంగారెడ్డి–పటాన్‌చెరు–అమీన్‌పూర్, కుత్బుల్లాపూర్–బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ అమలు చేయాలని ప్లాన్ వేశారు.

భూభారతి తరహాలో ఈ–స్లాట్ విధానాన్ని సైతం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తేవాలని యోచిస్తోంది. దీని ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, సేవల్లో వేగం పెరుగుతుందని రెవెన్యూ శాఖ భావిస్తోంది.

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను బలోపేతం చేయడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ముందుగా మౌలిక సౌకర్యాల కల్పనను ప్రారంభించింది. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా 38 సొంత, 106 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఏటా అద్దె రూపంలోనే రూ.4.32 కోట్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో వీలైనంత త్వరగా సొంత భవనాలను నిర్మించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యం విధించారు. దాంతో ఇప్పటివరకు 56 కార్యాలయాలకు భూముల కేటాయింపు పూర్తయింది. శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చింది.

## " చంద్రబాబు " రాజకీయ దురంధరుడు : గూడూరి ఎరిక్షన్ బాబు..

### పనిచేసే ముఖ్యమంత్రి 'చంద్రబాబే' : కన్వీనర్ చేకూరి.సుబ్బారావు

### " చంద్రబాబు " కు అసాధ్యాన్ని.. సుసాధ్యాంగా : " గుమ్మ ఎల్లయ్య యాదవ్ "

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తన 75వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా, హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలిపిన దార్శనికుడిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలిసి విదేశాల్లో ఉన్నప్పటికీ,రాష్ట్రవ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భాగంగానే ఆదివారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షణ బాబు చేతుల మీదగా ముందుగా కేక్ కటింగ్ చేసి తెదేపా నేతలకు కార్యకర్తలకు పంచి పెట్టడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇంచార్జ్ " గూడూరి ఎరిక్షన్ బాబు " మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదని..పదవి ఉంది అధికార దర్పం ప్రదర్శించడానికి కాదని..ప్రజలకు సేవ చేయడానికేనని గుర్తించడంలోనే అసలు గెలుపు సూత్రం దాగి ఉందన్న సూత్రాన్ని మనసా వచా నమ్మి అందివచ్చిన అవకాశంతో అద్భుతాలు సృష్టించి అసాధారణ దురంధరుడిగా మారి.. మేరునగధీరుడిగా ఎదిగి..సరికొత్త చరిత్ర సృష్టించి..తాను సృష్టించిన చరిత్రను తానే తిరగరాసిన ఒకే ఒక్కడు నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 74ఏళ్ల చంద్రబాబు ముందు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం రూపంలో అనేక సవాళ్లున్నాయి. అయితే అపార అనుభవం,వినూత్న ఆలోచనా విధానం మేలుకలయికతో ఆ సవాళ్లను చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కోగలరన్నది ఆంధ్రుల అపారవిశ్వాసం అంటూ ఆయన పేర్కొన్నారు. తదుపరి మండల కన్వీనర్ " చేకూరి సుబ్బారావు " మాట్లాడుతూ అనితర సాధ్యం..సుదీర్ఘకాలం టీడీపీ అధినేతగా,ప్రతిపక్షనేతగా పార్టీని చెక్కు చెదరకుండా కాపాడిన చంద్రబాబు..ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని సమయాల్లోనూ తనకంటూ ఓ చరిత్ర సృష్టించుకున్నారంటూ ఆయన ప్రసంగించారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు " గుమ్మ ఎల్లయ్య యాదవ్ " మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన టీడీపీ..ఈ ఎన్నికల్లో జనసేన,బీజేపీతో కలిసి కూటమిగా మారి క్లీన్‌స్వీప్ చేసింది. ఘోర ఓటమిని.. ఘనవిజయంగా మార్చడం అందరికీ సాధ్యం కాదు. కానీ అది చేసి చూపిన నేత చంద్రబాబు మాత్రమే అంటూ ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శాసనసభ్యులు బిఎల్ఆర్ కూతురు వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ కవిత, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

సికింద్రాబాద్, సాక్ష్యం, ఏప్రిల్ 20:
ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారితో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరిస్తుంది

### గ్రామాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడే దేవుళ్ళు గ్రామీణ వైద్యులు
### కోదాడలో గ్రామీణ వైద్యుల సంఘం భవన ఏర్పాటు ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో స్థలాన్ని సమకూర్చేందుకు కృషి చేస్తా..
### జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు

కోదాడ ఏప్రిల్ 20 (సాక్ష్యం)
గ్రామీణ వైద్యుల సమస్యలన్నిటిని ఎమ్మెల్యే పద్మావతి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఆర్ఎంపి ,పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులపై దాడులు జరగడం బాధాకరమని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుంచి రక్షణ కల్పిస్తామన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడే దేవుళ్ళు గ్రామీణ వైద్యులు అని కొనియాడారు. గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అన్నింటిని వర్తింప చేస్తామన్నారు కోదాడలో గ్రామీణ వైద్యుల సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయించాలని సంఘం పక్షాన విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో సంఘ భవనానికి స్థలం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావుని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అమరులైన ఆర్ఎంపీలకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం సీనియర్ గ్రామీణ వైద్యులకు మెమెంటో లు అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోపాల లక్ష్మీ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్, జిల్లా సహాయ అధ్యక్షులు రహిమతుల్లా, జిల్లా కోశాధికారి జెర్రీపోతుల లక్ష్మణ్ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, మండలాల అధ్యక్షులు శ్రీరాములు, సైదులు, వెంకటప్ప చారి, మురళీకృష్ణ,సైదులు, బిక్షం, కోదాడ మండల ఇన్చార్జిలు విక్రమ్, తుమాటి రామకృష్ణ ,గోవింద నవీన్ కుమార్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు మన్సూర్ అలీ ,అనంత రాములు సాంబయ్య చారి, రమేష్ పలు మండలాల జిల్లాల బాధ్యులు తదితరులున్నారు.





## తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం వస్తుంది

### నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేశానికి ఎంతో అవసరం
### చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి....
### టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు.
### కోదాడలో ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మదినం

కోదాడ ఏప్రిల్ 20 (సాక్ష్యం)
తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి మాట్లాడారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేశానికి ఎంతో అవసరం అన్నారు. తెలుగు ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ మాజీ కార్యదర్శి కొల్లు నర్సయ్య. మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య. కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు. మండల పార్టీ ఉపాధ్యక్షులు కొల్లు సత్యనారాయణ గుల్లపల్లి రమేష్. ముంద్రా రామారావు. చీమల మహేష్. కోదాడ రేవంత్ రెడ్డి. కొత్త నరేష్ రెడ్డి. ఏటుకూరు సురేష్. షేక్ బాబా. షేక్ హబీబ్. బూరుగడ్డ థామస్. మాదాల రాంబాబు. సోమపొంగు సహదేవ్. సజ్జ రామ్మోహన్రావు. నాగేశ్వరరావు. బత్తినేని రవీంద్ర. తాళ్లూరి సూర్యనారాయణ. దండా నాగేశ్వరరావు. కొల్లు నరసింహారావు. తూముల ఏడుకొండలు. హనుమంతరావు. బత్తినే నాగేశ్వరావు. నర్రా రమేష్. సామర్తపు రాజు. బండారుపల్లి బాబురావు. దండమూడి బాబురావు. సిరిపురపు జ్యోతి బోస్. కొమ్ము వీరయ్య. నరేష్. తదితరులున్నారు.



## కమ్యూనిటీ మీడియేటర్స్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి. హెచ్. పంచాక్షరి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
కమ్యూనిటీ మీడియేటర్స్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి. హెచ్. పంచాక్షరి



అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజు అదివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి న్యాయమూర్తి సి. హెచ్. పంచాక్షరి ప్రసంగిస్తూ "సమాజంలోని వ్యక్తులు మరియు సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకోవడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలని తెలిపారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడినట్లయితే డబ్బు మరియు విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యస్థతా తత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా తెలియజేశారు .వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు "ప్రశంసా పత్రాలను" అందజేయడం జరిగింది. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి. బి. నిర్మలా గీతాంబ, సి. హెచ్. రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ మరియు సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి నుండి మల్లన్న గండి వయా కొత్తపల్లి, తాటికొండ జిట్టేగూడెం వరకు 15కోట్లతో రోడ్డు వెడల్పు మరియు బీటి రోడ్డు నిర్మాణానికి గత నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చెయగా నేడు ఆ శిలాఫలకాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఆవిష్కరించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని, బోర్ వెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామ ప్రజలకు వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రోడ్డు గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసినవేనని మళ్ళీ నేను ఎమ్మెల్యే అయ్యాకనే రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరకు గల రోడ్డు అభివృద్ధికి కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయాని అన్నారు. కొత్తపల్లి గ్రామ మహిళల తరపున మహిళా భవనాన్ని మంజూరు చేయాలని ఎంపీ డా. కడియం కావ్య గారిని కోరారు. అలాగే గ్రామంలో రెండు హైమస్ లైట్లకు నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులపై కొంతమంది మూరు లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబందించిన నిధులు వాటి జీవోలు, అవి వచ్చిన తేదీలతో సహా మీడియా ముందు, ప్రజల ముందు ఉంచానని అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసి బతికే వాళ్ళు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించేవారు, వందల ఎకరాల భూములను కబ్జా చేసేవారు దొంగ మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు సన్నాలకు 500బోనస్, రేషన్ షాప్ లలో ఉచిత సన్న బియ్యం పంపిణీ, దేశవ్యాప్తంగా రుణ మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే బీజేపీ కి పేద ప్రజల పట్ల ప్రేమ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వాయిదాలు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను గౌరవ ముఖ్యమంత్రి రెడ్డి గారు నెరవేరుస్తున్నార తెలిపారు. గత 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయలేదని, అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇక ముందు చేయాల్సిన అవసరం కూడా నాకు లేదని, ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకొని మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని వెల్లడించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు మాట్లాడుతూ. తన ఎంపీ లాడ్స్ నుండి మహిళ కమ్యూనిటీ భవనంతో పాటు హైమాస్ లైట్లకు మంజూరు ఇస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఎంపీ అన్నారు. గత పదేళ్లలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని భ్రష్టు పట్టించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన నాయకుడు ఇప్పుడు నిద్ర లేచి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. గత పాలకుల కారణంగా 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదగా 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని ఎంపీ స్పష్టం చేశారు. ఇప్పటికే మామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబోతున్నాయని పేర్కొన్నారు. వారి గృహప్రవేశానికి కూడా తప్పక వస్తానని అన్నారు. అన్ని రంగాల్లో అనుభవం ఉన్న నాయకుడు కడియం శ్రీహరి గారు అని వారి నాయకత్వంలో స్టేషన్ ఘనపురం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. ఈరోజు లైబ్రరీని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. విద్య ద్వారానే పేదరికం నిర్మూలించబడుతుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని సూచించారు. మహిళలు సైతం సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుడోజు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





**హత్నూర** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, కొన్యాల, రెడ్డి ఖానాపూర్, రెడ్డిపాలెం, హత్నూర, దౌల్తాబాద్, తదితర గ్రామాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాసాల గురువులు రెవరెండ్ కాంతారావు, కొన్యాల గురువులు రెవరెండ్ అమృతయ్య, లు వాక్యోపదేశం చేశారు. ఉదయాన్నే స్త్రీలందరూ తెల్లటి నూతన వస్త్రములు ధరించి కాగడాలు చేత పట్టుకొని ఏసుక్రీస్తుకు జయం కలుగును గాక జయం జయం హల్లెలూయ అంటూ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయాల ముంగట ఏర్పాటు చేసిన సిలువ వెలుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తు 33½ సంవత్సరాలు ఈ లోకంలో అనేక బోధనలు చేసి నీ నా పాపముల నిమిత్తం సిలువ వేయబడి చనిపోయి పాతిపెట్టబడి మూడవ దినమున పునరుత్థానుడై లేచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్తొరేట్ కమిటీ మెంబర్స్ నాయికోటి ప్రభాకర్,పాముల భాస్కర్,పాముల సాగర్,మదువ సామెల్,నీరుడి రమేష్,సంఘ పెద్దలు: గుడెపు భాస్కర్, శంకరయ్య,లక్ష్మయ్య యాదగిరి, నాయికోటి సుధాకర్, సాకలి ప్రభాకర్, గంగయ్య, పురుషోత్తం, పాల్గొన్నారు.

# సమాచార హక్కు రౌండ్ టేబుల్ సమావేశం



**దేవరకొండబీ ఏప్రిల్ 20 (సాక్ష్యం)** సమాచార హక్కు ప్రచార సమితి ప్రజలందరికీ బ్రహ్మాస్త్రం సమాచార హక్కు ప్రచార సమితి దేవరకొండ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమాచార హక్కు ప్రచార సమితి మండల అధ్యక్షులు నారమోని హరీష్ మాట్లాడుతూ సమాచార హక్కు 2005 పారదర్శకత జవాబు దారి తనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం పౌరులకు సాధికారత కల్పించడంలో దోహద పడుతుందని సమాచార హక్కు చట్టం ఒక బ్రహ్మాస్త్రం అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఐతరాజు కొండల్ ని సమాచార హక్కు ప్రచార సమితి నేరేడుగొమ్ము మండల ఉప అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజు . వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

### మెగా సిటీ నవకల వేదిక భారతరత్న

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ సెలబ్రేషన్స్ ప్రజెంటేషన్ 2025 అవార్డును అందుకున్న చిలక మారి వెంకటేశ్వర్లు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 సాక్ష్యం న్యూస్** హైదరాబాదులోని రవీంద్రభారతి కళా క్షేత్రంలో నిర్వహించిన మెగా సిటీ నవకల వేదిక భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెలబ్రేషన్స్ మరియు ప్రజెంటేషన్ 135వ అవార్డు 2025 కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన , సెషన్స్ కోర్టులో (మాజీ)పబ్లిక్ ప్రాసిక్యూటర్ పనిచేసి తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఎన్. డి. పి .ఎస్ . మర్డర్,డెత్ పెనాల్టీ,కేసులలో ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధి నిర్వహణలో భాగంగా వివిధ కేసుల్లో కన్విక్షన్ కోసం కృషి చేసినందుకు గాను రవీంద్రభారతి కళా క్షేత్రంలో నిర్వహించిన మెగా సిటీ నవ కళా వేదిక భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెలబ్రేషన్స్ , ప్రజెంటేషన్135వ అవార్డు రవీంద్ర భారతి కళా క్షేత్రంలో నిర్వహించిన మెగా సిటీ నవకల వేదిక భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెలబ్రేషన్స్ , ప్రజెంటేషన్ లో ముందు శాలువాతో సత్కరించి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ చెన్నారెడ్డి చేతుల మీదుగా అవార్డు ను (మాజీ) పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకలూరి వెంకటేశ్వర్లు అందుకున్నారు. ఈ అవార్డు రావడంతో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, స్నేహితులు,తోటి న్యాయవాద బృందం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మానవాళి మానాన్ని కాపాడిన శాస్త్రవేత్తలు పద్మశాలీలు

### డా పరికిపండ్ల అశోక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 సాక్ష్యం న్యూస్** ప్రపంచ మానవాళి మానాన్ని కాపాడే క్రమంలో గుండె నే కండె గ చేసి చేసి బట్టలు నేసి ప్రపంచ మానవాళి తల ఎత్తుకొని తిరిగేలా చేసిన శాస్త్రవేత్తలు పద్మశాలీలు అని, దారం దారాన్ని ఏకం చేసి బట్టలు నేసినప్పుడే మన నెట్వర్కింగ్ మొదలైందని అదే మన నెట్ వర్త్ అని, పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ ముందు ముందు సామాజిక సేవా రంగాలలో వారి వనరులను ఉపయోగపడేలా చూడాలని తద్వారా మార్వాడి నెట్వర్క్ నమూనాను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని ప్రముఖ సామాజికవేత్త సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఉద్బోధించారు. ఆదివారం నాడు పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ పి .బి. ఎన్ .ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పద్మశాలీలు భూమిపై ఉన్న మానవాళి మానాన్ని కాపాడే బట్టలను తయారు చేయడం మాత్రమే కాకుండా, ఈరోజు అంతరిక్షానికి వెళ్లే వ్యోమగాములకు సైతం బట్టలను తయారు చేసే పనిలో కీలకమైన ఒకే ఒక వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ జిల్లాకు చెందిన గార్ల వాసి, ఇస్రో సైంటిస్ట్ గంజి వెంకటరమణ కావడం ప్రతి పద్మశాలి గర్వించదగ్గ విషయమని తెలిపారు. నెట్వర్క్ ఈజ్ నెట్ వర్త్ అనే సిద్ధాంతాన్ని నమ్ముకుని ముందుకు సాగి రాజ్యాధికారం లక్ష్యంగా కొంతమంది మెరికలాంటి యువకులను తయారు చేసే వర్క్ షాప్ గా ఈ వేదిక పునాది కావాలని కోరారు. పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ చైర్మన్ గంజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్,బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్ రాములు, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ లతోపాటు దేశంలోని ఆరు రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి



**సాక్ష్యం( మెదక్ ప్రతి నిది ఏప్రిల్ 20)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయవలసిందిగా మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్ డిమాండ్ చేశారు. ఉచితంగా బస్సులు నడవడం వలన ఆటో డ్రైవర్లు ఈఎంఐ కట్టలేక ఆత్మహత్యల పాల్పడుతున్నారని అన్నారు. ఏప్రిల్ 25 తేదీ నాడు మెదక్ జిల్లా నుండి ఆకలి కేకల రథయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. తెలంగాణ లోని మొత్తం 119 నియోజకవర్గాలలో తిరుగుతూ..మే 27 ఇందిరా పార్క్ వద్ద ముగించడం జరుగు తుందన్నారు. ఆటో డ్రైవర్లపై దయ చేసి సమస్యలకు పరిష్కారం చూపగలరని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియజేయనున్నారు. ఈసందర్బంగా మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ గోస్వామి,కార్యనిర్వాహక కార్యదర్శి డి భూమయ్య,మెదక్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ తదితరులు ఉన్నారు.కాగా..ఆటో కేకలు రథయాత్ర 27 తేదీ నుండి మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ చమన్ బస్ డిపో నుండి న్యూ బాయ్స్ హైస్కూల్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు ఉంటుందన్నారు. ఈ రథయాత్రలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ప్రారంభమైన ఓపెన్ స్కూల్ పరీక్షలు

### మండల విద్యాధికారి సలీం షరీఫ్

**కోదాడ ఏప్రిల్ 20 (సాక్ష్యం)** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు.ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. చీఫ్ సూపర్డెంట్లుగా జి రాజు, సుశీల, వెంకటేశ్వరమ్మ, డిపార్ట్మెంటల్ అధికారులుగా డి వెంకటేశ్వర్లు, పి గోవిందు, మార్కండేయ వ్యవహరిస్తున్నట్టు తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కోదాడ ఏప్రిల్ 20 (సాక్ష్యం).**కోదాడ మార్కెట్ యార్డ్ సంత నందు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోదాడ సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్ ఆదివారం ప్రారంభించడం జరిగింది ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ గారు వైస్ చైర్మన్ బషీర్ ఆర్డీవో సూర్యనారాయణ ఏవో నగేష్ మార్కెట్ కమిటీ సెక్రటరీ బీవీ రాహుల్ కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు డైరెక్టర్స్ కమత వెంకటయ్య పార్వతి వెంకటేశ్వర్లు బాబురావు గోపుర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు కాసాని శివ పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లాకొమురవెల్లి మండలం కస్తూర్బా పాఠశాల సమీపంలో ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సానికి కొమురవెల్లి కి చెందిన జంగాపల్లి పద్మ ఇల్లు పై రేకులు ధ్వంసమై నేలకూలీ ఇంటిలో ఉన్నటువంటి వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఇద్దరికీ తీవ్ర గాయలై సిద్దిపేటలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవల గూర్చి ఆరా తీశారు ఎలాంటి వైద్య సేవలు అవసరం ఉన్న అందించే విధంగా చేస్తానని మనోధైర్యాన్ని కల్పించారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఎన్నిక



**ఖానాపురం ఏప్రిల్ 20( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి గాను కమిటీ ఎన్నుకున్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు గా గొల్లపల్లి సురేష్ ,ఉపాధ్యక్షులు దబ్బేట శ్రీనువాస్ , ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్ , అధికార ప్రతినిధి షేక్ హుస్సేన్ , కార్యదర్శిలు నాగుల రమేష్ , చెడిపాక అశోక్ , పెద్ద పెల్లి యాకన్న , కోశాధికారి నాలగిరి మధు, ఎస్ కె రబ్బాని , కార్యవర్గ సభ్యులు మానిపాటి రాజు ,గొల్లపల్లి ప్రకాష్ , బానోతు నాగేష్ , చల్ల యాకన్న , కోడి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గతించిన ఖానాపురం మండల కేంద్రంలో గాని మండలంలోని ఏ గ్రామంలో కూడా పేదోని తలరాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం లేకపోవడం విచారకరమైన విషయమన్నారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించాలని బుధరావుపేట గ్రామ ప్రజలు యువకులు ముందుకు వచ్చి విగ్రహాన్ని నిర్మించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. అతి త్వరలో విగ్రహ నిర్మాణానికి సంబంధించిన పనులు జరుగుతాయని గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు మేధావులు ఉద్యోగులు గ్రామ ప్రజలందరూ విగ్రహ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

### ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం

# భూ భారతి చట్టం అమలు చేస్తుంది: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్షి న్యూస్ 20 ఏప్రిల్** ఆదివారం కుల్చారం మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో మహిపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భూభారతి చట్టం సందేశం రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు.నూతన భూ చట్టం తో భూ సమస్యలు పరిష్కారంలికాబోతున్నాయని రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చున్నారు. మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్, డీఈఓ రాధా కిషన్, వ్యవసాయ శాఖ అధికారి పుణ్యావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# భూ భారతితో భూములకు భరోసా

### – అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 20 ఏప్రిల్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రాలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లామన్నే కుల సంగం సమావేశం



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాలో వర్గీకరణ జరిగిన సందర్భములో మన్నే కులాన్ని ఎ గ్రూప్ లో చేర్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఎందుకు సంగారెడ్డి జిల్లా లోని వివిధ గ్రామాల మన్నే కుల బంధువులు అందరూ ఈ రోజు మన్నే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో భాగంగా మన్నే వారి ప్రాధాన్యత ,ఐక్యత ను వివరించడం జరిగింది అనంతరం సంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యుల వివరాలు. అధ్యక్షులు నాయకుని జ్ఞానం మన్నే నారాయణ ప్రధాన కార్యదర్శి.మన్నే వెంకట్. జాయింట్ కార్యదర్శి మన్నే శ్రీనివాస్కోశాధికారి మన్నే ఈశ్వర్ ఉపాధ్యక్షులుమన్నే హరి కృష్ణ సామల రాజేందర్మన్నే శివ కుమార్ మన్నే పవన్ కుమార్ ఎల్లపొల్ల మల్లేష్సహాయ కార్యదర్శి మన్నే దశరథయం లక్ష్మయ్య ఎం.మోహన్ షేకమొల్ల లక్ష్మణ్ బి.కృష్ణ సలహాదారులు. మన్నే నర్సింలు.బాలబాద్రి నాగరత్నం. మన్నే పాపారావు. మన్నేయాదయ్యమన్నే బుచ్చయ్యమన్నే అశోక్ నాయకుని దేవేందర్. ఏళ్ళపొల్ల సత్యనారాయణ. మన్నే శంకర్. లను ఎన్ను కున్నారు ఈ కార్యక్రమం లో జిల్లా లోని వివిధ గ్రామాల వారు హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం




**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** జనగామ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో (ధర్మకంచ) ఆదివారం రోజున నిర్వహించిన 2015-2016 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గారు ప్రధానోపాధ్యాయులుగా రాజేందర్, మారుతి ప్రసాద్, బాలరాజు, రమేష్, ఆంజనేయులు, సతీష్, నరేందర్, నాగరాజ్, రాములు, నజీరుద్దిన్, అశోక్, పద్మజ, జ్యోతి, విధులు నిర్వహించారు సుమారు 25 మంది విద్యార్థులు 6 నుంచి పది తరగతులకు వివిధ సబ్జెక్టులను చక్కగా బోధించారు..చివరగా తదనంతరం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను స్వీయ క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

– ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** చిత కంటి వైద్య శిభిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివారం రోజున జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం అనేది చాలా గొప్ప కార్యక్రమం.గతంలో కెసిఆర్ గారు ఎర్రవెల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి చాలామంది వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఈకార్యక్రమం భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద కళ్ళను స్క్రీనింగ్ చేసిన కార్యక్రమం కంటి వెలుగు అని అన్నారు 60 ఏళ్ల పైబడిన వారు తమ జీవితం సాఫీగా ముందుకు సాగాలంటే వారి పని వారు చేసుకోవాలంటే కళ్ళు బాగుండాలి వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయించాలని బొంగు రాజేందర్ రెడ్డి గారు చాలా చక్కని కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండలం నుండి 250 మందికి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించారు. వారికీ కావలసిన మెడిసిన్ అందించారు.అందులో 85 మందికి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు పరీక్షించి చెప్పారు. వారికిని దగ్గరుండి హైదరాబాద్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించే బాధ్యత మన బొంగు రాజేందర్ రెడ్డి గారు తీసుకుంటున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారికి మీ తరఫున నా తరఫున మరియు వారికి సహకరిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ శ్రేణులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా నర్మేట్ట మండలం హన్మంతాపూర్ గ్రామ వాస్తవ్యులు కమటం సుభద్ర– శ్రీరాములు కుమార్తె భవాని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 'టీం శివంగి' రాష్ట్రంలో తొలిసారి

## రంగంలోకి మహిళా కమాండోల బృందం !

– నిర్మల్ మామడ అడవిలో చిక్కుకున్న మహిళలను కాపాడేందుకు టీం శివంగి వెళ్లింది



**నిర్మల్ (సాక్ష్యం న్యూస్ ) :** ఆడవాళ్లు కూడా తక్కువ కాదని నలుగురు మహిళలు కారడవిలోకి వెళ్లారు. అయితే రాష్ట్రంలో మొదటిసారిగా ఎస్పీ జానకి షర్మిల అధ్యర్యంలో టీం శివంగి అనే మహిళా కమాండోల బృందాన్ని ప్రారంభించారు. తునికాకు సేకరణకు వెళ్లిన నలుగురు మహిళలు నిర్మల్ దగ్గర ఉన్న మామడ అడవిలో చిక్కుకున్నారు. చీకటిలో దారి తప్పిపోయి ఇంకా దట్టమైన అడవిలోకి వెళ్లిపోయారు. దీంతో వీరిని కాపాడేందుకు మహిళా పోలీసు బృందం వెళ్లింది.

**మహిళా కానిస్టేబుళ్లను ఎంపిక చేసి :**

ఆ నలుగురు మహిళలు ఏమాత్రం బెదరకుండా కారడవిలోకి వెళ్లారు. అయితే దీనికి ముఖ్య కారణం.. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిలనే. ఎందులోనూ ఆడవాళ్లు తక్కువ కాదని ఆమె నిరూపించడానికి మొదటిసారిగా టీం శివంగి అనే మహిళా కమాండోల బృందాన్ని ప్రారంభించారు. ఇందులోని సభ్యులను పురుష కమాండోల విధంగానే తీర్చారు. దీనికోసం మహిళా కానిస్టేబుళ్లను ఎంపిక చేసి వారికి 45 రోజుల పాటు కఠిన శిక్షణ అందించారు. వీరికి వ్యాయామాలు చేయించడం, పోరాట నైపుణ్యాల్లో మెలకువలు కూడా నేర్పించారు. అలాగే పేలుడు పదార్థాల వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. అడవుల్లో మ్యాప్ రీడింగ్, ఆకస్మిక వ్యూహాలు అవలంభించడం, శత్రువుల కదలికలను గుర్తించడం, ఎదురు దాడులకు దిగడం వంటి అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. అయితే ఈ బృందాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క కలెక్టరేట్‌లో ప్రారంభించారు.

## పేటలో బీరప్ప.. కథ ప్రదర్శన





**సాక్ష్యం (పాపన్నపేటఏప్రిల్ 20)** సంస్థాన్ పాపన్నపేటలో బీరప్ప కథ నాటక ప్రదర్శన వైభవంగా సాగింది.గురువారం రాత్రి నుండి శనివారం వరకు ఎల్లమ్మ ఆలయ సమీపన జరిగింది.నరభూపతి రాజుగా నగేష్,కమలక్ష్మీ దేవిగా కృష్ణ,బీరప్ప వేశాధారణ లో విట్టల్,కామరాతి గా సిద్దులు నాటక ప్రదర్శన చేశారు.వివిధ రకాల వేశాధారణతో నాటక ప్రదర్శన,నృత్యాలు స్థానికులనీ కనువిందు చేసింది.చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

## అనితర సాధ్యుడు నారా.చంద్రబాబు నాయుడు : డాక్టర్ మన్నె రవీంద్ర

– నేటి సీఎం సమర్థవంతమైన పాలనకు చిరునామా : షేక్ జిలాని

– యువతకు ఆదర్శప్రాయుడు 'చంద్రబాబు' : పోతిరెడ్డి వెంకటరమణారెడ్డి

– ఏకైక దార్శనికుడు చంద్రబాబు : వడ్లమూడి లింగయ్య చౌదరి

– భావితరాల భవిష్యత్ " చంద్రబాబు " : మేకల బాదరయ్య యాదవ్



**ప్రకాశంజిల్లా బ్యూరో : సాక్ష్యం** ప్రజల కోసం అలుపెరగని కృషి చేస్తూ ధార్మనికతకు నిలువటద్దం..నవ్యాంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్,ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్,టిడిపి ఎర్రగొండపాలెం త్రిసభ్య కమిటీ మాజీ సభ్యులు,పశ్చిమ ప్రాంత ప్రాణదాత " డాక్టర్ మన్నె రవీంద్ర " పేర్కొన్నారు.ఆదివారం నాడు ఎర్రగొండపాలెం పట్టణంలో గల స్థానిక రవీంద్ర నర్సింగ్ హోమ్ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " డాక్టర్ మన్నె రవీంద్ర " నేతృత్వంలో అటహాసంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ గగన స్థలంలో తన అసాధారణ దూర దృష్టితో ఒక నక్షత్ర సముదాయంగా ఉద్యవించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అంటూ ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎర్రగొండపాలెం మండల మాజీ కన్వీనర్ " షేక్ జిలాని " మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సమర్థవంతమైన పాలనకు చిరునామాగా చంద్రబాబు ప్రజల హృదయాలలో నిలిచారన్నారు.తదుపరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు సంక్షేమ సంఘం నాయకులు " పోతిరెడ్డి వెంకట రమణారెడ్డి " మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలతో దేశంలోనే తనదైన ముద్ర వేసుకున్న చంద్రబాబును నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.తదుపరి తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ముస్లిం మైనార్టీల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు " షేక్ ఇస్మాయిల్ " మాట్లాడుతూప్రతిక్షణం ప్రజా సంక్షేమంతో ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న ఆయన విజన్,ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం మరియు అనుచరనీయమన్నారు.చివరగా ఎర్రగొండపాలెం కమ్మ సంక్షేమ సంఘం నాయకులు " వడ్లమూడి లింగయ్య చౌదరి " మాట్లాడుతూ భారత్ అంటే ఢిల్లీ,బొంబాయి, కలకత్తా కాదని తెలుగు రాష్ట్రంలో హైదరాబాద్,విజయవాడ,విశాఖ వంటి మహా నగరాలు ఉన్నాయని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక దార్శనికుడు చంద్రబాబు అన్నారు.చివరగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు " మేకల బాదరయ్య యాదవ్ "మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు రాజకీయ వారసుడిగా చంద్రబాబు నాయుడు పోషించిన పాత్ర అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది..పల్లన్న ప్రజా సేవ నచ్చింది

– పేదల కోసం ఉచిత వైద్యం అందిస్తున్న ఎమ్మెల్యే కృషికి ఫిదా

– గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున తరిగొప్పుల మండలం బొత్తల పర్రె గ్రామం నుంచి దాదాపు 50మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16నెలలు గడుస్తున్న పాలన విషయంలో పూర్తిగా విఫలం అయింది.. మా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ప్రజా సేవ నచ్చింది..అదే కాకుండా పేదల కోసం ఉచిత వైద్యం అందిస్తున్న ఎమ్మెల్యే కృషికి ఫిదా అయ్యామని తెలిపారు. అనంతరం బిఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

### మరిపెడలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్

### మహారాజ్ బోగ్ భండారో కార్యక్రమంలో పాల్గొన్న

## ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

– మహబూబాబాద్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్,

– ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి









**మహబూబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 సాక్ష్యం న్యూస్** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు...మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను సేవాలాల్ జయంతి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ లంబాడ ప్రజలను,జాతులను ఏకం చేసి ఓకే తాటిపై నడిపిన మహా నాయకుడని అలాంటి మహా నాయకుడు ఆరోజు కాలంలో ఉన్నారు కాబట్టే గిరిజనులు అందరూ ఏకమై వ్యవసాయ పనులు చేసుకుంటూ స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు.. దేశ చరిత్రలోనే సేవాలాల్ మహారాజును మించిన గొప్ప నాయకుడు లేరని వారు వారన్నారు... భవిష్యత్ తరాల పిల్లలకు సేవాలాల్ మహారాజ్ గురించి తెలియాలంటే ప్రతి ఇంటిలో అతని ఫోటోను పెట్టుకోవాలన్నారు... అప్పుడే సేవాలాల్ మహారాజ్ గురించి తెలుస్తుందన్నారు..ఆ జన్మ బ్రహ్మచార్యుడిగా ఉండి జగదంబ యాడి సేవలో ఉండి గిరిజనులకు విద్యాబుద్ధులు నేర్పించి అందరిని ఏకతాటిపై నడిపించిన ఆ మహా నాయకుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉ ందన్నారు.. నేటి యువతరం సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని అతని బాటలో ప్రయాణించాలన్నారు..

**ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ**

సేవాలాల్ మహారాజ్ గిరిజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు... గిరిజనులుగా పుట్టడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని భారతదేశమంతటా గిరిజనులు 15 కోట్ల పైబడి జనాభా ఉ న్నారని,గిరిజనులందరూ ఏకమై సేవాలాల్ మహారాజ్ నడిచిన మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో సాగాలన్నారు... గిరిజనులను దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు సేవాలాల్ మహారాజ్ అన్ని అన్నారు...

**ఖమ్మం ఎంపీ రామసహాయ రఘురాం రెడ్డి మాట్లాడుతూ**

గిరిజనులు లంబాడ భాషతో పాటుగా వేషధారణను కూడా అలవాటు చేసుకోవాలని,గిరిజనుల వేషధారణ అంటే ఎంతో బాగుంటుందని గిరిజనుల పక్షాన 1976 సంవత్సరంలోనే స్వర్గీయులు మంత్రి రామచంద్ర రెడ్డి గిరిజనుల రిజర్వేషన్ కోసం మాటలు లేవనెత్తారన్నారు.. సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉ ందన్నారు..గిరిజనులు మాత్రం ఆ నాయకుడు కోసం చేసిన సేవలను గుర్తించుకొని వాటిని నెరవేర్చి మార్గంలో నడుచుకోవాలన్నారు.కార్యక్రమం లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్,సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,దేశిరామ్ నాయక్, భూక్యా రవి రాథోడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్,కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ ఐలమల్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లు,చాపల యాదగిరి రెడ్డి, సంపేట రాము గౌడ్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,బండి శ్రీనివాస్,మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, రాములు నాయక్, వీరన్న నాయక్,భూక్యా కృష్ణా నాయక్, కోట వెంకటరెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, పాంగోత్ రాంలాల్ నాయక్, కమలాకర్, రాజశేఖర్, ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లైవ్ స్టేట్ కో ఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, గంధసిరి అంబరీష, నరసింహారెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, రవి నాయక్, మండలాల యూత్ అధ్యక్షులు నరేష్, సురేష్, ప్రశాంత్,శ్రీకాంత్,రాజు , కాంగ్రెస్ నాయకులు గంధసిరిబిక్షపతి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సేవాలాల్ భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## నేడే భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు




**సాక్ష్యం (పాపన్నపేటఏప్రిల్ 20)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 న ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం గురించి మల్లంపేటలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్లంపేట గ్రామం లోని రైతు వేదికలో మెదక్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈకార్యక్రమం జరగనుంది.ఈసందర్భంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.

## డ్యూక్ వర్సిటీలో అడ్మిషన్ సాధించిన విజయవాడ కుర్రాడు!



**హైదరాబాద్ ఏప్రిల్ 20 సాక్ష్యం న్యూస్** తాము అనుకున్నది సాధించాలని చాలా మంది కలలు కంటుంటారు..కానీ వాటిని సాధించేందుకు కొందరే కష్టపడతారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా..వాటిని ఎదుర్కొని నిలబడి అనుకున్నది సాధించేవారు కొందరే ఉంటారు. అలాంటి కోవకు చెందిన కుర్రాడే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన ఆకర్ష్ చిట్టినేని. ఇతను అతి తక్కువ మంది ప్రవేశం పొందగలిగే ప్రతిష్ఠాత్మక డ్యూక్ యూనివర్సిటీలో అడ్మిషన్ దక్కించుకున్నాడు. రెండు తెలుగు రాష్ట్రా నుంచి ఈ డ్యూక్ యూనివర్సిటీలో కేవలం ఆకర్ష్ మాత్రమే చోటు దక్కించుకోగా.. దేశ వ్యాప్తంగా ఆరుగురు అడ్మిషన్లు సాధించారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకిగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిన ఆకర్ష్ చిట్టినేనికి అమెరికాలోని 40 ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీస్ నుంచి ఆఫర్స్ వచ్చాయి. వీటితో పాటు రూ. 25 కోట్ల విలువైన స్కాలర్‌షిప్ ఆఫర్ పొందడంతో.. ప్రపంచ స్కాలర్‌ల ఎలైట్ లీగ్‌లోకి అకర్ష్ చేరాడు. ఈ ఆగస్ట్ నెలలో అకర్ష్ ఈ ప్రతిష్ఠాత్మక అమెరికన్ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టనున్నాడు. విజయవాడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదివిన ఆకర్ష్.. వరుసగా ఆరు సంవత్సరాలు స్కూల్ టాపర్‌గా నిలిచాడు. 10లో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించి..గోల్డ్ మెడల్ కూడా సాధించాడు. సాట్ ప్రవేశపరీక్షలో 98 శాతం మార్కులు సాధించి నాలుగు అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్ పరీక్షలలో డిస్టింక్షన్లతో ఏపీ స్కాలర్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఇదే కాకుండా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో మల్టీవేరియబుల్ కాలిక్యులస్ అధ్యయనం చేసేందుకు స్కాలర్‌షిప్ పొందాడు. 2023 ఏప్రిల్‌లో అమెరికాలోని అలబామాలో జరిగిన నాసా హ్యూమన్ ఎక్స్‌ప్లోరేషన్ రోవర్ ఛాలెంజ్–2023 పోటీలో కూడా అవార్డు గెలుచుకున్నాడు. ప్రతిష్ఠాత్మక అమెరికన్ డ్యూక్ విశ్వవిద్యాలయంలో చోటు దక్కిడంపై అకర్ష్ హర్షం వ్యక్తం చేశాడు. తన ప్రయాణం కేవలం కళాశాల అడ్మిషన్ల గురించి మాత్రమే కాదని.. తాను నేర్చుకునే పరిజ్ఞానాన్ని ఇతరులకు ఉపయోగపడేలా చేస్తానన్నాడు. "డ్యూక్ యూనివర్సిటీలో తాను కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా, చరిత్ర సృష్టించే వ్యక్తిగా ఎదగాలని ఆశిస్తున్నట్టు తెలిపాడు.



# పంజాబ్‌పై ఆర్సీబీ రివేంజ్ విక్టరీ

## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరిన ఆర్సీబీ

సొంత గడ్డ బెంగళూరులో జరిగిన పరాభవానికి ఆర్ సి బి ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం మొహాలీలో జరిగిన మ్యాచ్లో ఆతిథ్య పంజాబ్ కింగ్స్ జట్టును వారి గడ్డమీద ఓడించి మొన్నటి ఓటమికి ఆర్ సి బి రివేంజ్ తీర్చుకుంది. పంజాబ్ నిర్దేశించిన 158 పరుగుల టార్గెట్ ను ఆర్ సి బి సునాయాసంగా ఛేదించింది. మరో 7 బంతులు ఉండగానే ఆర్సిబి బ్యాటర్లు లక్ష్యాన్ని ఊదేశారు. కేవలం రెండు రోజుల వ్యవధిలో ప్రత్యర్థిని వారి గడ్డమీద రజత్ పాటిదార్ సేన ఓడించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులకే పరిమితమైంది

. ఓపెనర్ విరాట్ కోహ్లీ (54 బంతుల్లో 73 పరుగులు నాటౌట్, 7 ఫోర్లు, 1 సిక్సర్), దేవదత్ పడిక్కల్ (35 బంతుల్లో 61 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ తో రాణించడంతో ఆర్సీబీ విజయం నల్లేరుపై నడకగా మారింది. పంజాబ్ బౌలర్లలో చహల్, అర్షదీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్ తలో వికెట్ తీశాడు. ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఛేజింగ్ మాస్టర్‌గా నిలిచాడు. చివరి వరకూ క్రీజులో ఉండి ఆర్సీబీకి విజయాన్ని అందించారు. ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది.మొదట టాస్ నెగ్గిన బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. పంజాబ్ ఓపెనర్లు జట్టుకు శుభారంభాన్ని ఇచ్చారు. 4.2 ఓవర్లలో 42 వద్ద ప్రియాంష్ ఆర్య (15)ను ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా ఔట్ చేశాడు. తన తరువాతి ఓవర్లో మరో ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ (17 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్సర్)ను పాండ్యానే పెవిలియన్ చేర్చాడు. ఆపై పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ను కుదురుకోనివ్వలేదు. 10 బంతులాడిన అయ్యర్ 6 పరుగులు చేసి రొమారియో షెఫర్డ్ బౌలింగ్ లో కృనాల్ పాండ్యా పట్టిన క్యాచ్ కు ఔటయ్యాడు. లాస్ట్ మ్యాచ్ లో ఆర్సీబీ మీద మంచి ఇన్నింగ్స్ ఆడిన నేహాల్ వధేరా (5) రనౌట్ కావడంతో పంజాబ్ కు ఊహించని దెబ్బ తగిలింది. డొమెస్టిక్ బౌలర్ సుయాష్ శర్మ ఆకట్టుకున్నాడు. ఒకే ఓవర్లో పంజాబ్ కు చెందిన ఇద్దరు బ్యాటర్లను ఔట్ చేశాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్ వేసిన సుయాష్ శర్మ రెండో బంతికి జోష్ ఇంగ్లిష్ (17 బంతుల్లో 29 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్సర్)ను, అదే ఓవర్లో 5వ బంతికి మార్కస్ స్టోయినిస్ (1)ను సైతం క్లీన్ బౌల్డ్ చేశాడు. మరో వికెట్ పడకుండా శశాంక్ సింగ్ (33 బంతుల్లో 31 పరుగులు, 1 ఫోర్), మార్కో జాన్సన్ (20 బంతుల్లో 25 పరుగులు, 2 ఫోర్లు) ఆర్సీబీ బౌలర్లను ఎదుర్కొన్నారు. కానీ స్కోరు వేగాన్ని పెంచకపోవడం, హిట్టింగ్ కు చూడకపోవడంతో పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. సాధారణ టార్గెట్ కావడంతో ఏ టెన్షన్ లేకుండా బెంగళూరు విజయాన్ని అందుకుంది. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా, సుయాశ్ శర్మ 2 వికెట్లు చొప్పున పడగొట్టారు. రొమారియో షెఫర్డ్ ఒక్క వికెట్ తీశాడు.మొత్తం 5 విజయాలతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరగా, పంజాబ్ 4వ స్థానానికి పడిపోయింది. అయితే తొలి 5 స్థానాల్లో ఉన్న గుజరాత్, ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ, పంజాబ్, లక్నో 5 మ్యాచ్‌లలో నెగ్గా.. మెరుగైన రన్ రేటుతో గుజరాత్ అగ్రస్థానంలో నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ 2వ స్థానంలో ఉంది.

## నాకన్నా పడిక్కల్ బాగా ఆడాడు

### ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అతడికి ఇవ్వాల్సింది కానీ నాకు ఎందుకు ఇచ్చారో తెలీదు: విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో పంజాబ్ కింగ్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సూపర్ విక్టరీని అందుకుంది. ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. అయితే ఈ 158 పరుగుల సక్సెస్ ఫుల్ లక్ష్య ఛేదనలో దేవ్‌దత్ పడిక్కల్ (61; 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (73★; 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఇద్దరు కలిసి జట్టును విజయం దిశగా నడిపించి ఆకట్టుకున్నారు. ఇద్దరు కలిసి 103 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు విరాట్ కోహ్లీకి వరించింది.అయితే ఈ మ్యాచ్ విజయం తర్వాత విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు చేశాడు. "ఇది మాకు చాలా కీలకమైన మ్యాచ్. ఈ రెండు పాయింట్లు ప్లే ఆఫ్స్ రేసులో భారీ మార్ తెస్తాయి. బయట స్టేడియాల్లో మేం అద్భుతంగా ఆడుతున్నాం. ఎనిమిది పాయింట్ల నుంచి పది పాయింట్లకు వెళ్తే.. పాయింట్స్ టేబుల్‌లో భారీ తేడా వస్తుంది. ప్రతి మ్యాచ్‌లో రెండు పాయింట్లు సాధించాలన్నదే మన మైండ్ ఉండాలి. నేను మరింత దూకుడుగా ఆడాలనుకున్నాను. నిజం చెప్పాలంటే, నాకన్నా దేవ్ (పడిక్కల్) మ్యాచ్‌లో బాగా ఆడాడు. ఈ అవార్డు అతడికి ఇవ్వాల్సింది. కానీ నాకు ఎందుకు ఇచ్చారో తెలీదు.""నేను ఒక ఎండ్ లో ఆడుతూ.. చివర్లో దూకుడు పెంచాలనుకున్నాను. ఇలా ఆడితే ఒక టెంప్టేషన్ ఉంటుంది. గత మ్యాచులో తక్కువ ఓవర్ల కావడం వల్ల మాకు కష్టంగా అనిపించింది. టీ20లో ఓ మంచి భాగస్వామ్యం చాలు, గేమ్ మారిపోతుంది. వేలంలో మాకు కావాల్సిన జట్టు దక్కింది. రోమారియో జట్టులోకి రావడం, లివింగ్ స్టన్ ఉండటం జట్టుకు బాగా కలిసొచ్చింది. డేవిడ్, జితేష్, పటీదార్ లాంటి ఆటగాళ్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తిస్తున్నారు. గెలవాలన్న తపన వాళ్లలో ఉంది. ఇలాంటి ఆటతీరుతో గెలిచే అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయి." అని విరాట్ చెప్పుకొచ్చాడు. కాగా, ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచులలో విరాట్ కోహ్లీ.. నాలుగు హాఫ్ సెంచరీలు బాదాడు. ఇందులో మూడు అజేయంగా సాధించినవే. అలానే ఈ 8 మ్యాచుల్లో 59, 31, 7, 67, 22, 62, 1, 73 పరుగులు చేశాడు.

# ముంబై ఇండియన్స్ ఆల్ రౌండ్ ప్రదర్శన

## 9 వికెట్ల తేడాతో చెన్నైపై గెలుపు

ఐపీఎల్-2025లో సీఎస్కేతో తాజాగా జరిగిన మ్యాచులో ముంబై ఇండియన్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఘన విజయాన్ని అందుకుంది. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

విజయంలో రోహిత్ శర్మ (45 బంతుల్లో 76; 4 ఫోర్లు, 6 సిక్సులు), 226 స్ట్రైక్ రేటుతో సూర్య కుమార్ యాదవ్ (30 బంతుల్లో 68; 6 ఫోర్లు, 5 సిక్సులు) కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా సూర్యకుమార్ అద్భుతంగా సిక్స్ బాది మ్యాచును ముగించాడు. కాగా, ముంబయికిది నాలుగో విజయం కాగా, చెన్నైకిది ఆరో ఓటమిఅంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (53★), శివమ్ దూబే (50) అర్ధ శతకాలతో రాణించారు. ఆయుష్ మాత్రే (32), షేక్ రషీద్ (19), ఓవర్టన్ (4★) పరుగులు చేశారు. కెప్టెన్ ధోనీ (4), రచిన్ రవీంద్ర (5) నిరాశపరిచారు. ముంబయి బౌలర్లలో బుమ్రా రెండు, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, శాంట్నర్ తలో వికెట్ దక్కించుకు



న్నారు.గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్‌కు దూరమైన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో బరిలోకి దిగిన 17 ఏళ్ల ఆయూష్ మాత్రే.. తన అరంగేట్ర మ్యాచులోనే భారీ షాట్లతో అలరించాడు. రెండు సిక్సులు, నాలుగు ఫోర్లు బాది 32 పరుగుల చేశాడు. ఈ క్రమంలోనే చాహర్ బౌలింగ్‌లో శాంట్నర్ చేతికి చిక్కి పెవిలియన్ చేరాడు.జడేజా, శివమ్ దూబే కలిసి ఇన్నింగ్స్‌ను చక్కగా నిర్మించారు. దూబె 30 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. వీరిద్దరు సిక్స్‌లు, ఫోర్లతో చెలరేగారు. కానీ బుమ్రా వీరిద్దరిని విడదీశాడు. దూబె ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ ధోనీ కూడా నిరాశపరిచాడు. చివరి బంతి వరకు జడేజా క్రీడులో ఉండి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

# క్రికెట్ చరిత్రలో జడేజా గ్రేటెస్ట్ ఫీల్డర్

## టీమ్ఇండియా మాజీ ఆటగాడు ఆశీశ్ నెహ్రా

భారత్‌లో క్రికెట్ అంటే ఓ మతం!. ఇక్కడ చిన్న పెద్ద తేడా లేకుండా ఏ టోర్నీ జరిగినా ఫుల్ క్రేజ్ ఉంటుంది. క్రికెటర్లను ఆరాధిస్తారు, అనుసరిస్తారు అభిమానులు. అయితే సాధారణంగా చాలా మంది క్రికెట్ గురించి ప్రస్తావన వస్తే బ్యాటర్లు, బౌలర్ల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటారు!. ఇవే కాకుండా క్రికెట్‌లో కీపింగ్, ఫీల్డింగ్ వంటి చాలా బాధ్యతలు ఉంటాయి. వీటి గురించి చాలా మంది ప్రస్తావించరు!. వికెట్ కీపింగ్‌లో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ పేరు ఎక్కువగా వినిపిస్తుంది. ఈ క్రమంలో క్రికెట్ చరిత్రలో గ్రేటెస్ట్ ఫీల్డర్ ఎవరో చెప్పేశాడు టీమ్ఇండియా మాజీ ఆటగాడు ఆశీశ్ నెహ్రా. క్రికెట్‌లో గ్రేటెస్ట్ ఫీల్డర్ ఎవరో చెప్పమంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా పేరు చెప్పేశాడు నెహ్రా.ఇన్ని సంవత్సరాలుగా నేను చాలా మంది గొప్ప ఫీల్డర్‌లను చూశాను. కొందరు అవుట్‌ఫీల్డ్‌లో రాణించేవారు. మరికొందరు ఇన్నర్ సర్కిల్‌లో చాలా బాగా ఫీల్డింగ్ చేసేవారు. 30-యార్డ్ సర్కిల్‌లో అత్యుత్తమ ఫీల్డర్‌గా జాంటీ రోడ్స్‌ను పరిగణిస్తారు. ఆల్ రౌండ్ ఫీల్డింగ్ గురించి మాట్లాడేటప్పుడు, ఏబీ డివిలియర్స్, ఆండ్రూ సైమండ్స్, జడేజా కూడా కచ్చితంగా నాకు గుర్తుకు వస్తాడు. అయినా నేను టాప్ ప్లేస్ జడేజాకే ఇస్తాను. ఇది కేవలం అతడి వయసు గురించి మాత్రమే కాదు. ఇన్నేళ్లుగా అతడి నైపుణ్యాలు మారలేదు. ఇదంతా అతడి అద్భుతమైన ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంది. అతడు ఏం తింటాడో నాకు తెలియదు, కానీ అదేంటో మాతో షేర్ చేసుకోవాలని అన్నాడు. మోడ్రన్ క్రికెట్‌లో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా రవీంద్ర జడేజా ప్రసిద్ధి చెందాడు. కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ అద్భుత ప్రదర్శనలు చేశాడు. అతడి ఫీల్డింగ్ కూడా అంతే అసాధారణమైనది. 36ఏళ్ల ఈ ఆటగాడు అత్యుత్తమ ఫీల్డర్లలో ఒకడిగా ఉన్నాడు. జడేజాకు అత్యుత్తమ క్యాచింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. అందుకే ఇటీవల ఓ ఛానల్‌లో జరిగిన చిట్ చాట్‌లో ఆశీశ్ నెహ్రా జడేజాను క్రికెట్ చరిత్రలో గ్రేటెస్ట్ ఫీల్డర్‌గా పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో జడేజా మిశ్రమ ప్రదర్శన చేశాడు. 7 మ్యాచ్‌ల్లో 4 వికెట్లు తీశాడు. ఈ సీజన్ లో బ్యాటు, బంతితో మ్యాజిక్ చేయలేదు. అయినా చెన్నై సూపర్ కింగ్స్ లో అత్యంత విశ్వసనీయ ఆల్-రౌండర్‌లలో జడేజా ఒకడు. ఇప్పటికైనా జడేజా ఫామ్‌లోకి వచ్చి మిగిలిన మ్యాచ్‌లలో బలంగా తిరిగి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.



# శ్రేయస్ అయ్యర్‌తో కోహ్లీ గొడవ!

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో పంజాబ్ కింగ్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదిరే విజయాన్ని అందుకుంది. ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్‌లల్లో ఐదింటిలో విజయం సాధించింది ఆర్సీబీ. ఈ ఐదు విజయాలు కూడా బయటి స్టేడియాల్లో వచ్చినవే. హోమ్ స్టేడియం పిచ్‌పై ఆడిన మూడు మ్యాచుల్లో ఓడింది. అయితే తాజా మ్యాచులో విరాట్ కోహ్లీ – పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గొడవ పడ్డారు!. ఇద్దరు మాట మాట అనుకుని.. ఒకరిమీదకి మరొకరు వెళ్లారు.తాజాగా ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్‌ను నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 157 పరుగులకే కట్టడి చేసింది ఆర్సీబీ. అనంతరం ఈ స్కోర్‌ను ఏడు బంతులు మిగిలివుండగానే ఛేదించింది. ఆర్సీబీ బౌలర్ల దెబ్బకు వరుసగా వికెట్లను కోల్పోయిన పంజాబ్ కింగ్స్... ఓ దశలో 76 పరుగులకు నాలుగు వికెట్లను పోగొట్టుకుంది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య (22), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (33) మంచి శుభారంభం అందించినా మిగతా వారు చేతులెత్తేయడంతో భారీ స్కోరును చేయలేకపోయింది. మధ్యలో జోస్ ఇంగ్లీస్ (29), ఆఖరి ఆరు ఓవర్లలో శశాంక్ సింగ్ ( 31 నాటౌట్), మార్కో జాన్సన్ (25 నాటౌట్) కాస్త చెప్పుకోదగ్గ పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో సుయాశ్ శర్మ 2, కృనాల్ పాండ్య 2, రొమారియో షెఫర్డ్ ఒక వికెట్ తీశారు.అనంతరం ఛేదనలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సులంభంగానే స్కోరు చేసి టార్గెట్ ను అందుకుంది. దేవ్‌దత్ పడిక్కల్ (61; 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (73★; 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా రాణించారు. ఇద్దరు కలిసి జట్టును విజయం దిశగా నడిపించారు. అయితే ఈ క్రమంలోనే మ్యాచ్ విజయం అనంతరం విరాట్ కోహ్లీ ) మైదానంలోనే తన చర్యలతో.. శ్రేయస్ అయ్యర్ ను టీజ్ చేశాడు. విజయం సింబల్ చూపిస్తూ.. రెచ్చిపోయాడు. దీంతో కాస్త అసహనానికి గురైన శ్రేయస్.. విరాట్ దగ్గరికి వెళ్లి కాస్త గట్టిగానే మాట్లాడినట్లు కనిపించింది. దీంతో కోహ్లీ కూడా మొదట కాస్త గట్టిగానే మాట్లాడి ఆ తర్వాత నవ్వుతూ పక్కకు తప్పుకున్నాడు. మరి నిజంగానే ఇద్దరు సీరియస్ గా చర్చించుకున్నారా? లేదా సరదాగానా? అనేది పక్కాగా తెలియలేదు. కాగా, ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచులలో కోహ్లీ.. నాలుగు హాఫ్ సెంచరీలు బాదాడు. ఇందులో మూడు అజేయంగా సాధించినవే. అలానే ఈ 8 మ్యాచుల్లో 59, 31, 7, 67, 22, 62, 1, 73 పరుగులు చేశాడు.



# వైభవ్ సూర్యవంశీ వండర్ భాయ్

## మాజీ క్రికెటర్ల, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు, ఐపీఎల్ బుడ్డోడు వైభవ్ సూర్యవంశీపై టీమిండియా మాజీ క్రికెటర్ల, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశంసల జల్లు కురిపించాడు. క్రికెట్‌లో వైభవ్ సూర్యవంశీ వండర్ భాయ్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ.. రాజస్థాన్ రాయల్స్ తరపున అరంగేట్రం చేశాడు. 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన ఆటగాడిగా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా తరలించి అందర్నీ ఆశ్చర్యపరిచిన ఈ బిహార్ కుర్రాడు.. ఫియర్‌లెస్ గేమ్‌తో లక్నో బౌలర్లను చెడుగుడు ఆడాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నాననే బెరుకు లేకుండా స్పిన్నర్లు, పేసర్లను అలవోకగా ఆడేసాడు. 14 ఏళ్ల వయసే అయినా.. తన ఆటలో ఎంతో మెచ్యూరిటీ చూపించాడు. 20 బంతుల్లో 2 ఫోర్లు 3 సిక్సలతో 34 పరుగులు చేసి ఎయిడెన్ మార్క్రమ్ బౌలింగ్ స్టంపౌటయ్యాడు.జియో హాట్‌స్టార్ ప్రోగ్రామ్‌లో సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. అతనికి అవకాశం ఇచ్చిన రాజస్థాన్ రాయల్స్ జట్టును ప్రత్యేకంగా అభినందించాడు. 'తల్లిదండ్రులు తమ 30 లేదా 40 ఏళ్ల వయసులోనే ఇలా తమ పిల్లల అరంగేట్రాన్ని చూస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి. ఇది ఏ మాత్రం నమ్మశక్యం కానిది. వైభవ్ సూర్యవంశీ కొట్టిన తొలి రెండు సిక్స్‌లు అద్భుతమైన బంతులకు వచ్చినవే. స్పిన్నర్లను చాలా మెచ్యూరిటీగా ఆడాడు. తన ఆటతో ప్రతీ ఒక్కరిని ఆకట్టుకున్నాడు. ఔటైనప్పుడు అతను ఏడ్చాడు. అతని వయసు అలాంటిది. అది సహజంగా వచ్చిన దు:ఖమే. ఈ కుర్రాడికి అవకాశం ఇచ్చిన రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్‌దే పూర్తి క్రెడిట్. అతనిపై నమ్మకం ఉంచి టాపార్డర్‌లో అత్యుత్తమ ప్లాట్‌ఫామ్ ఇచ్చింది. మరో లెఫ్టాండర్ ఉన్నా కూడా అతనితో కలిసి ఓపెనర్‌గా ఆడించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంటే ఈ వండర్ భాయ్‌ని ఆవిష్కరించింది.'అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 మెగావేలంలో ఈ కుర్రాడిని రాజస్థాన్ రాయల్స్ రూ. 1.10 కోట్లకు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ అవకాశాన్ని అతను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు.



# వైభవ్ సూర్యవంశీ ఆట చూసేందుకే నిద్ర లేచా

## టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

ఐపీఎల్‌లో అతిపిన్న వయసున్న ప్లేయర్‌గా రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. శనివారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ ఓటిమి పాలైంది. అయితే ఆ జట్టు ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన మాత్రం చరిత్రలో నిలిచిపోయింది. 20 బంతుల్లో 34 పరుగులు చేసిన అతడి ఆటతీరు అందరినీ ఆకట్టుకుంది. తాను ఎదుర్కొన్న ఫస్ట్ బాల్‌నే సిక్స్ కొట్టాడు వైభవ్. రాజస్థాన్ మ్యాచ్ ఓడిపోవడం వల్ల కన్నీరు పెట్టుకున్నాడు. ఈ ఘటన చాలా మందిని బావోద్వేగానికి గురిచేసింది. అయితే అతడిపై ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, ఇంగ్లాండ్ క్రికెటర్ సామ్ బిల్లింగ్స్ కూడా వైభవ్‌కు అభినందనలు తెలిపారు. తాను ఈ 8వ తరగతి స్టూడెంట్ ఆటను చూసేందుకు నిద్ర లేచాను అని సుందర్ పిచాయ్ అన్నారు. ఐపీఎల్‌లో సూర్యవంశీ అద్భుతమైన అరంగేట్రం అని కొనియాడాడు. "14 ఏళ్ల కుర్రాడి ఆట సూపర్. అస్సలు ఊహించలేదు. మొదటి బంతిని ఎదుర్కొన్న అతడి బ్యాట్ దూకుడు చూడండి. కుర్రాడిగా ఉన్న రోజుల్లో యువరాజ్ సింగ్‌ను చూసినట్లు అనిపిస్తోంది" ఇంగ్లాండ్ ప్లేయర్ సామ్ బిల్లింగ్స్ అన్నాడు. "వైభవ్ ఐపీఎల్ అరంగేట్రం బాగుంది. కవర్స్ మీదుగా ఫస్ట్ బాల్‌ను సిక్స్ బాదాడు. 14 ఏళ్ల అబ్బాయి- వావ్" అని డామియన్ ఫ్లెమింగ్ వైభవ్‌ను కొనియాడాడు. " ఫస్ట్ బాల్ నుంచే తన ఉద్దేశం ఏంటో చెప్పాడు. అయితే ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ ఓడిపోయి ఉండొచ్చు. సూర్యవంశీ మాత్రం ఆకట్టుకునే ఆటతీరు ఆడాడు. అతడికి మంచి ఫ్యూచర్ ఉందనిపిస్తోంది" అని ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు. టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ 14 ఏళ్ల 23 రోజుల్లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. అంతకుముందు ఈ ఘనత ప్రయాస్ రే బర్మన్ (16 ఏళ్ల 157 రోజులు) పేరిట ఉంది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వైభవ్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. తుది జట్టులో చోటు దక్కకపోయినా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు దిగాడు. బిహార్‌కు చెందిన ఈ కుర్రాడు గతేడాది మెగా వేలంలో రూ.1.10 కోట్ల ధర పలికాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడి మరీ అతన్ని రాజస్థాన్ రాయల్స్ దక్కించుకుంది. వేలంలో అమ్ముడుపోయిన అతిపిన్న వయసు ఆటగాడిగానూ వైభవ్ రికార్డుకెక్కాడు.

